# సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవాలి

## శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు


బహుమతులను అందజేస్తున్న మండలి చైర్మన్ మోషేన్‌రాజు,మంత్రి కారుమూరి

తణుకు,అక్టోబర్ 1(ప్రభన్యూస్): పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణంలో జిల్లాపరిషత్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకుని ఒంగోలు జాతి వృషభరాజములబల ప్రదర్శన పోటీలను రెండవ రోజు ప్రారంభించిన రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ కారుమూరి వెంకట నాగేశ్వరరావు ముందుగా స్వర్గీయ డా. వైయస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పోటీలను తిలకించి పోటీల్లో పాల్గొన్న ఎద్దుల యజమానులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు మాట్లాడుతూ సాంస్కృతిక సంబంధమైన, సంప్రదాయాలను కాపాడడంలో కారుమూరి ఎల్లప్పుడూ ముందంజలో ఉంటారన్నారు, ప్రజలందరిలో ఉత్సాహం నింపడానికి ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో అభినంద నీయమన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా సేవలు అందించడంతో పాటు ప్రజలకు సంతోషాన్ని ఈ ఉత్సవంలో కోలాహలంగా పాల్గొన్న ప్రజలు ఆనం దాన్ని సంతోషాన్ని పొందు తున్నారని ముదునూరి ప్రసాదరాజు అన్నారు, పోటీలు చూడడానికి ప్రజల ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు, ఈ సందర్భంగా శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజుని శాలువతో సన్మానించి ఉడ్‌తో తయారు చేసిన ఎద్దుల బండ్ల జ్ఞాపికలను మంత్రి కారుమూరి నాగేశ్వరరావు బహూకరించారు. శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, వైసిపి అధ్యక్షులు మంగిన సూర్య, మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టూరి సుబ్బారావు చౌదరి, వీర్రాజు పాల్గొన్నారు.

# ప్రతిభ లేకుండా వారసత్వం రాణించదు


నివాళి అర్పిస్తున్న మండలి బుద్ధప్రసాద్

అవనిగడ్డ, అక్టోబర్ 1 (ప్రభన్యూస్): ప్రతిభ లేకుండా వారసత్వం ఎక్కడా రాణించలేదని, ప్రతిభ ఉంది కాబట్టే వారి కుటుంబం మొత్తం నేడు సినీ రంగంలో గొప్ప కీర్తి సంపాదించు కుందని డా.మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సుప్రసిద్ధ సినీ హాస్య నటులు, పద్మశ్రీ అల్లు రామలింగయ్య శత జయంత్యుత్సవాల సందర్భంగా అవనిగడ్డ గాంధిక్షేత్రంలో దివి సీమ లలిత కళా సమితి ఆధ్వర్యంలో పద్మశ్రీ అల్లు రామలింగయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండలి మాట్లాడుతూ అల్లు రామ లింగయ్య సినీ రంగంలోకి రాకముందు స్వాతంత్ర్య సమరయోధులు అని, స్వతంత్ర పోరాటంలో జైలు జీవితం కూడా అనుభవిం చారన్నారు. అనంతరం నాటకాల ద్వారా సమాజంలో చైతన్యం తీసుకునిరావాలనే ఉద్దేశ్యంతో నాటకరంగంలోకి, ఆ తర్వాత సినీ రంగంలోకి అడుగుపెట్టారన్నారు. అవనిగడ్డ గాంధిక్షేత్రంకు అల్లు రామలింగయ్యకి సన్నిహిత సంబంధం ఉందని, ఎన్నోసార్లు గాంధి క్షేత్రానికి విచ్చేశారన్నారు. అప్పట్లో గాంధి క్షేత్రంపత్రిక నడిపేటప్పుడు ఎంతగానో ప్రోత్స హించారన్నారు. నేడు కేవలం ఒక హాస్య నటుడికి శత జయంత్యుత్సవాలు చేస్తున్నట్లు కాకుండా ఒక గొప్ప జాతీయవాది, గొప్ప స్వతంత్ర పోరాట యోధుడికి చేస్తున్నామ న్నారు. ఇటువంటి గాంధేయ భావాలు గల గొప్ప దేశభక్తుడిని, అణువణువు జాతీయభా వాన్ని కలిగిన అల్లు రామలింగయ్యని అంద రూ స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దివిసీమ లలిత కళాసమితి సభ్యులు, టీడీపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం సభ్యులు పాల్గొన్నారు.

# నేడు గాంధీ క్షేత్రంలో సాంస్కృతిక ప్రదర్శనలు


మాట్లాడుతున్న దిరిశం బాలకోటయ్య

అవనిగడ్డ, సెప్టెంబర్ 1 (ప్రభన్యూస్): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో అక్టోబర్ 2 వ తేదీ సాయంత్రం 4 గంటలకు అవనిగడ్డ గాంధిక్షేత్రంలో మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతా యని గాంధిక్షేత్రంలో జరిగిన విలేఖరుల సమావేశంలో టీడీపీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిరిశం బాలకోటయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉప సభాపతి డా.మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షత వహిస్తారని, ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షులు బి.ఏడుకొండలు విచ్చేస్తారని తెలి పారు. ప్రజలందరూ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయవలసిందిగా కోరారు. టీడీపీ సాంస్కృతిక విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరాంజనేయులు, నియోజకవర్గ సాంస్కృతిక విభాగ అధ్యక్షులు బోలెం రామారావులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరునే కొనసాగించాలి

## మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్


నిరాహార దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న బుద్ధప్రసాద్

అవనిగడ్డ, సెప్టెంబర్ 1 (ప్రభన్యూస్): విజయవాడలోని ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరును మార్చడాన్ని నిరసిస్తూ అవనిగడ్డలో తెలుగుదేశం పార్టీ రిలే నిరాహార దీక్షలు చేపట్టింది. పేరు మార్చడం వల్ల ఎన్టీఆర్‌ను తీవ్రంగా అవమానించారని, ఎన్టీఆర్ పేరునే కొనసాగించాలంటూ టీడీపీ నేతలు నినా దాలు చేశారు. తమ డిమాండ్ పరిష్కారమ య్యేంత వరకు రిలే దీక్షలు కొనసాగుతాయని టీడీపీ నేతలు చెప్పారు. డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పేరు మార్చ డాన్ని నిరసిస్తూ అవనిగడ్డలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షా ప్రాంగ ణాన్ని మాజీ ఉపసభాపతి డా.మండలి బుద్ధ ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా మండలి మాట్లాడుతూ ప్రభుత్వంపై పలు విమర్శలు చేశారు. విశ్వవిద్యాలయానికి ఎన్టీ ఆర్ పేరు తొలగించి, వైఎస్సార్ పేరు పెట్టడం వలన ప్రజలకు కలిగిన ఉపయోగం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణ యం వలన ఎంతోమంది వైద్య విద్యార్థులు నష్టపోతారని అన్నారు. ఎన్టీఆర్ పేరును తొలగించడాన్ని యావత్ తెలుగు జాతితో పాటు రక్తం పంచుకుని పుట్టిన వైఎస్సార్ కుమార్తె షర్మిల సైతం తప్పుపట్టారని గుర్తుచేశారు. రక్తం పంచుకుపుట్టిన చెల్లెలు కూడా ముఖ్యమంత్రి నిర్ణయాన్ని వ్యతిరేఖించడంతో విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరును కొనసాగించడానికి ముఖ్యమంత్రి పునఃపరి శీలన చేయాలని బుద్ధప్రసాద్ డిమాండ్ చేశారు. అవనిగడ్డ మండలం పాత యడ్లంక గ్రామా నికి రోడ్డు మార్గమైన కాజ్ వే కొట్టుకుని పోతే కనీసం తక్షణ చర్యగా బ్రెయిలీ బ్రిడ్జి కూడా నిర్మించలేదని, గడిచిన 3 సంవత్స రాలుగా అక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బం దులు స్థానిక ఎమ్మెల్యేకి కనిపించడం లేదా అన్నారు. ఎదురుమొండి దీవులు కోతకు గురవుతుంటే, దీవులను రక్షించే ఆలోచన ప్ర భుత్వానికి లేదని అన్నారు. ఎవరైనా సమస్య వచ్చిందని పోలీస్ స్టేషన్‌కి వెళ్తే న్యాయం జరుగుతుందని నమ్మకం లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర డీజీపీ సైతం కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చిందంటే అది ఎంత సిగ్గుచేటో అర్థం చేసుకోవాలన్నారు.

## నాగబాబు కుటుంబానికి బూరగడ్డ పరామర్శ

కృత్తివెన్ను అక్టోబర్ 1 (ప్రభ న్యూస్): గుడి దిబ్బ గ్రామంలోని కొండూరి నాగబాబు కుటుంబాన్ని మాజీ డిప్యూటీ స్పీకర్, రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్ శనివారం పరామర్శించారు. ఇటీవల కొండూరి నాగబాబు పాముకాటుకు గురై మరణించడం జరిగింది. ఈయన కుటుంబాన్ని పలువురు నాయకులు పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదారు స్తున్నారు. ఈ మేరకు డిప్యూటీ స్పీకర్ వేదవ్యాస్ నాగబాబు కుటుంబాన్ని పరా మర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నాగబాబు మృతి విషయంలో జరిగిన పరిణామాలు తనను బాగా బాధించాయని తెలిపారు. బాబి, తాతాజీ, పలువురు నాయకులు వేదవ్యాస్ వెంట వున్నారు.

## రక్తదానంతో ప్రాణాలను రక్షించవచ్చు



గుడివాడటౌన్, అక్టోబర్ 1 ( ప్రభ న్యూస్ ): రక్తదానం చేయ డం ద్వారా పలువురి ప్రాణాలను రక్షించవచ్చని రీజినల్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ రాజ కుమార్ అన్నారు.శనివారం స్థానిక హోమియోపతి ఆసుపత్రి లో జాతీయ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు కేంద్రప్రభుత్వ ఆదేశాల మేరకు సేవా పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం రక్తదాన కార్యక్రమా న్ని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టామని,గుడివాడ పరిసర ప్రాంత ప్రజలకు వినియోగించడం జరుగుతుందన్నారు. కార్య క్రమంలో రిటైర్డ్ డైరెక్టర్ కొల్లిరాజు,లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు తిరు పతయ్య, జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ పాల్గొన్నారు.

## జన్మభూమి స్ఫూర్తితో దంత వైద్య శిబిరం



గుడ్లవల్లేరు,అక్టోబర్ 1(ప్రభ న్యూస్) జన్మభూమి స్ఫూర్తితో దంత వైద్య శిబిరం మండల కేంద్రమైన గుడ్లవల్లేరు లో స్థానిక డాక్టర్ సి ఎల్ వెంకట్రావు జన్మభూమి మెడికల్ సెంటర్ నందు శనివారం ఏలూరు సెయింట్ జోసఫ్ మెడికల్ కాలేజి వారి ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిభిరం లో దంత పరీక్షలకు పెద్ద సంఖ్యలో రోగులు విచ్చే శారు. పరీక్షల అనంతరం అవసరమైన రోగులకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## అభివృద్ధిపై సమీక్షా సమావేశం



గూడూరు అక్టోబర్ 1(ప్రభ న్యూస్): గూడూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు శనివారం మండల ఎంపీపీ సంగా మధుసూదనరావు అధ్యక్షతన అక్టోబర్ 2 వ తేదీ నుండి ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా గ్రామాల్లో జరగబోవు అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద్భంగా ఎంపీపీ మధుసూదనరావు మాట్లాడుతూ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సభలు ఏర్పాటు చేసుకుని గ్రామానికి, ప్రజలకు అవసర మైన పనులను గుర్తించి ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా పనులు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్బారావు , పి.ఆర్ ఎ. ఈ లోయ హరిబాబు, హౌసింగ్ ఎ ఈ, పంచాయతీ సెక్రటరీలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఎన్ ఆర్ ఈ జి ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

Karur Vysya Bank
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
డివిజనల్ ఆఫీస్, 38-8-46, ఫస్ట్ ఫ్లోర్, ఆల్ ఇండియా రేడియో ఎదురుగా, లబ్బీపేట, యమ్.జి.రోడ్, విజయవాడ - 520010. ఫోన్ నెం: 0866-2495705, పాలకొల్లు బ్రాంచ్ నెం.9652270270

**సవరణ**

తేది.01.10.2022 న ఆంధ్రప్రభ దినపత్రికలో ప్రచురించబడిన మెస్సర్స్ శ్రీ లలితా ఫైనాన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక ప్రొప్రయిటర్ : శ్రీ టి.వెంకట సత్య సుబ్బారావు గారికి సంబంధించిన అమ్మకపు నోటీసు ప్రకటనలోని వేలం తేది.24.10.2022 గా ప్రచురించినారు. వేలం తేది.26.10.2022 గా చదువుకోగలరు. మిగిలిన వాటిలో ఎటువంటి మార్పు లేదు. ఈ మార్పును గమనించగలరు.

తేది: 01.10.2022
ప్రదేశం : విజయవాడ
అధీకృత అధికారి
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్